

చిన్నకోడూరు : దాసరివాడలో ఏకగ్రీవంగా తీర్మాన పత్రాన్ని జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డికి అందజేస్తున్న గ్రామస్తులు



చిన్నకోడూరు : గంగాపూర్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



సిద్దిపేట రూరల్ : మాచాపూర్‌లో ఏకగ్రీవ తీర్మానం పత్రం అందుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

# మేమంతా మంత్రి హరీశ్‌రావు వెంటే..

- సంచార కులాలు ఎంబీసీలుగా గుర్తింపు
- జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ

చిన్నకోడూరు, నవంబర్ 8 : మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు వెంటే మేమంతా ఉంటామని ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మండలంలోని రామంచ మధిర గ్రామం దాసరివాడ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ కూర మాణిక్యరెడ్డికి అందజేశారు. సీఎం కేసీఆర్ సంచార కులాలను ఎంబీసీలుగా గుర్తించారని ఆమె తెలిపారు. ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మంత్రి హరీశ్‌రావుకు మంచి స్పందన వస్తున్నదన్నారు. ప్రతిపక్షాలకు డిపాజిట్ రాదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ సదానందంగౌడ్, సర్పంచ్ సంతోషీవిక్రమాదిత్య, సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంపగుత్తగా కారుకే మా ఓటు

- మాచాపూర్, శంకర్‌నగర్, సీతారాంపల్లి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం
- తిన్న రేవు తలవాలె : సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, నవంబర్ 8 : గంపగుత్తగా కారు గుర్తు ఓటేసి హరీశ్‌రావును గెలుపించుకుంటామని ఆయా గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మండలంలోని మాచాపూర్, సీతారాంపల్లి, శంకర్‌నగర్ గ్రామాల్లోని ప్రజల ఆహ్వానం మేరకు బుధవారం సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీహరిగౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బాలకిషన్‌రావు, బీఆర్‌ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు యాదయ్య సమావేశమయ్యారు. సుడా చైర్మన్ మాట్లాడుతూ చింతమడక బిడ్డ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, ప్రతి ఇంటికీ చేసిన మేలును మరువొద్దన్నారు. రోజుకు 18 గంటలు ప్రజలకోసం కష్టపడుతున్న హరీశ్‌రావుకు అండగా ఉండాలని కోరారు. అనంతరం కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానాలను స్వీకరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నల్ల నరేందర్‌రెడ్డి, మాచాపూర్ సర్పంచ్ భాగ్యాబాలయ్య, ఎంపీటీసీ రాజవ్వచంద్రం, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సీతారాంపల్లి సర్పంచ్ యాడబోయిన ఎల్లవ్వ, బీఆర్‌ఎస్ నాయకులు నాగరాజు, రాజు, బీఆర్‌ఎస్ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.



నారాయణరావుపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు




సిద్దిపేట రూరల్ : పుల్లూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

# మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ ఖాయం

## బీఆర్‌ఎస్వీ నాయకుడు మెరుగు మహేశ్

సిద్దిపేట, నవంబర్ 8 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం.. మంత్రి హరీశ్‌రావుకు లక్షా50వేల మెజార్టీ రావడం ఖాయమని బీఆర్‌ఎస్వీ జాతీయ నాయకుడు మెరుగు మహేశ్ అన్నారు. బుధవారంపట్టణ శివారులోని లింగారెడ్డిపల్లిలో బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన రెడ్డి యాదగిరిని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పయ్యావుల శ్యామ్‌యాదవ్, సమన్వయ కర్త నార్లపురం రామ్మోహన్, నాయకులు భూక్యా భిక్షపతి నాయక్, పెర్క మధు, పట్టణ అధ్యక్షుడు మహిపాల్‌గౌడ్, నంగునూరు మండల అధ్యక్షుడు గోవిందారం రవి, తప్పుట పరశురాములు, చిన్నకోడూరు మండల అధ్యక్షుడు గుజ్జరాజు, రూరల్ మండల ఆధ్యక్షుడు బండి శ్రీకాంత్, అరవింద్‌రెడ్డి, కోడెల నరేశ్, నెల్లుట్ల విజయ్, నారాయణరావుపేట మండల ఆద్యక్షుడు ఆకుల సతీశ్, నాయకులు రమేశ్, శేఖర్, శ్రావణ్‌గౌడ్, బాల్‌లింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్వీ జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డి యాదగిరిని సన్మానిస్తున్న నాయకులు

# ఇబ్రహీంనగర్ ఎంపీటీసీ కుటుంబానికి మంత్రి పరామర్శ



చంద్రం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి హరీశ్‌రావు

చిన్నకోడూరు, నవంబర్ 8 : మండలంలోని ఇబ్రహీంనగర్, రామునిపట్ల ఎంపీటీసీ జ్యోతి భర్త, మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మందపల్లి చంద్రం ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు బుధవారం ఇబ్రహీంనగర్‌లో ఎంపీటీసీ జ్యోతి భర్త చంద్రం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. మంత్రి వెంట సొసైటీ చైర్మన్ కనకరాజు, వైస్ ఎంపీపీ పాపయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచ్ నెమలి సుభాష్, నాయకులు ఆంజనేయులు, మల్లేశం ఉన్నారు.

# జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

సిద్దిపేట నియోజకర్గంలో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గులాబీ జెండాలె రామక్క అనే పాటకు గజ్జె చందయ్య దంపతులు మంత్రి హరీశ్‌రావు జెండాలతో ఉత్సాహంగా పాల్గొనడం అక్కడ ఉన్న వారిని ఉత్సాహపర్చింది.

**-నమస్తే నెట్‌వర్క్‌సిద్దిపేట జోన్, నవంబర్ 8**

# పోలీస్ అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్, సీపీ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లాకు నియమించిన పోలీస్ అబ్జర్వర్ సోనామ్ టెన్‌సింగ్ భూటియాను పట్టణ శివారులోని హరిత మినర్వా హోటల్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. సీపీ శ్వేత పోలీస్ అబ్జర్వర్ సోనామ్ టెన్‌సింగ్ భూటియాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితులు తదితర అంశాల గురించి పోలీస్ అబ్జార్వర్‌కు సీపీ శ్వేత వివరించారు.



సిద్దిపేట అర్బన్ : తడ్కపల్లి ఐకేపీ సెంటర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట అర్బన్ : ఎన్సాన్‌పల్లిలో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న కుమ్మరి సంఘం నాయకులు



సిద్దిపేట టౌన్ : ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ శోభారాణి

# గౌడ సంఘానికి కుర్చీలు అందజేత

నంగునూరు, నవంబర్ 8 : మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన బుర్ర రాజుగౌడ్ తన భార్య బుర్ర పద్మ జ్ఞాపకార్థం రూ.10 వేలు విలువ గల కుర్చీలను తన కుమారులు రజినీకర్, నవీన్‌తో కలిసి బుధవారం గౌడ కుల సంఘానికి అందజేశారు. కుర్చీలు అందజేయడంతో గౌడ సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సొసైటీ అధ్యక్షుడు మల్లయ్య, సంఘం సభ్యులు సాయిలు, యాదగిరి, కృష్ణ, రామచంద్రం, శ్రీనివాస్, లక్ష్మణ్, రంజిత్ పాల్గొన్నారు.